నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

శుక్రవారం 1 డిసెంబర్ 2023 | HYDERABAD | పేజీలు : 12
FRIDAY, DECEMBER 1, 2023 | | PAGES




### ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

హైదరాబాద్ జిల్లాలో 15 నియోజకవర్గాల పరిధిలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎలాంటి చెదురు మదురు సంఘటనలు జరగకుండా ఓటర్లు పూర్తిగా సహకరించారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు కృషి చేసిన పోలీస్, మీడియా, జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు.



- రొనాల్డ్‌రాస్



ఘాన్సీ బజార్ పోలింగ్ కేంద్రంలో ఓటేసేందుకు వచ్చిన మహిళలు



మదీనాలో యువతి తొలి ఓటు సంబురం



వీల్ చైర్‌లో...

# భద్రంగా భవితవ్యం

## ఈవీఎంలలో ఓటరు తీర్పు నిక్షిప్తం

### గ్రేటర్‌లో ప్రశాంతంగా ఎన్నికలు

స్ట్రాంగ్ రూమ్‌లకు చేరుకున్న ఈవీఎంలు

3న ఓట్ల లెక్కింపు.. మెజార్టీపైనే చూపులన్నీ..

బీఆర్ఎస్ అభ్యర్థుల్లో గెలుపుపై ధీమా

లోపలి పేజీల్లో..

**గ్రేటర్‌లో జరిగిన** శాసనసభ ఎన్నికల్లో గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన అభ్యర్థులందరూ ఇక ఊపిరి పీల్చుకున్నారు. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల తలరాతలన్నీ ఈవీఎంలలో నిక్షిప్తం చేసి వాటిని భారీ బందోబస్తు నడుమ స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచారు. ఓటరు తీర్పు ఎటు వైపు ఉందో తెలుసుకోవడానికి ఈ నెల 3 వ తేదీన ఓట్ల లెక్కింపు చేయనున్నారు. ఇదిలా ఉంటే మూడోసారి అధికారం పక్కా అని, బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపుపై ధీమాగా ఉన్నారు.

**- సిటీబ్యూరో, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ)**



సికింద్రాబాద్ వెస్లీ స్కూల్‌లో ఓటేసిన ఆటో డ్రైవర్



## గ్రేటర్ పోలింగ్ 49%

### హైదరాబాద్ జిల్లా పోలింగ్ 46.56 శాతం

### రంగారెడ్డి జిల్లాలో 59.94% | మేడ్చల్ జిల్లాలో 56%

**ఓటు హక్కు** ప్రాధాన్యతను వివరిస్తూ అవగాహన కల్పించినా గ్రేటర్ ఓటరు మారలేదు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల వారీగా మొత్తం ఓటింగ్‌ను పరిశీలిస్తే 2018 అసెంబ్లీ ఎన్నికల కంటే గణనీయంగా తగ్గింది. బస్తీ ఓటర్లు మినహా నగరంలో యువకులు, విజ్ఞానవంతులు ఓటు హక్కును వినియోగించుకోలేదు. తెలంగాణలో మూడు సార్లు జరిగిన ఓటింగ్ సరళిని గమనిస్తే హైదరాబాద్, చుట్టూరా ఉన్న జిల్లాల్లోనే తక్కువగా ఉండగా, తాజా ఓటింగ్ కూడా 50శాతం లోపే ఉంది. పాత నగరంలోని పలు నియోజకవర్గాలతోపాటు, కోర్ సిటీలోనూ ఇదే తరహా పోలింగ్ శాతం నమోదు కావడం ప్రతి ఎన్నికలలో సర్వసాధారణంగా మారింది. **- సిటీబ్యూరో, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ)**

**జిల్లా వారీగా ఓటింగ్ శాతం**

| జిల్లా | 2014 | 2018 | 2023 |
|---|---|---|---|
| హైదరాబాద్ | 52.7 | 50.3 | 46.56 |
| రంగారెడ్డి | 68.4 | 64.9 | 59.94 |
| మేడ్చల్ | 51.7 | 55.9 | 56.00 |





బేగంపేటలో..